చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆరు నెలల చిన్నారిపై జరిగిన అత్యాచారం చేసిన వ్యక్తికి ఉరిశిక్ష సరైనదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు అన్నారు. ముద్దాయికి ఈ సభ్య సమాజంలో ఉండే అర్హత లేదన్నారు. ప్రస్తుతం ఆడపిల్లలను బయటికి పంపాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఆడవాళ్లను ముట్టుకుంటేనే శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తమ కుటుంబానికి సిపిఐ పార్టీ తరఫున అండగా ఉంటామన్నారు. బాలికకు మెరుగైన వైద్య సదుపాయం అందించేలా చూడాలని కోరుతున్నామన్నారు.

ప్రతి సమస్యకు వారంలోగా పరిష్కారం చూపాలి

23 నుంచి 27 వరకు ఆధార్ అప్‌డేషన్ పై ప్రత్యేక శిబిరాలు

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అందే వినతులను ఆయా ప్రభుత్వ శాఖలు వారంరోజుల్లోగా పరిష్కరించాలని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మండలస్థాయిలో పరిష్కరించదగిన వినతులను అక్కడే పరిష్కరించాలని జిల్లా కేంద్రం వరకు వచ్చే పరిస్థితి కల్పించవద్దన్నారు. జిల్లాలో ప్రజా వినతుల పరిష్కారంపై కలెక్టర్ మండల, జిల్లా స్థాయి అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్, జె.సి. తదితరులు వినతులు స్వీకరించారు. జిల్లాలో ఏ మండలంలోనూ అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న మాటే వినిపించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వాటిపై తహశీల్దార్ లు గట్టి నిఘా వుంచాలన్నారు. ఆధార్ లో ఆయా వ్యక్తుల తాజా సమాచారంతో అప్‌డేషన్ చేసే నిమిత్తం జిల్లాలో జూలై 23 నుంచి 27 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని దీనిపై విద్యార్థులు, ఆయా వర్గాల ప్రజల్లో అవగాహన కలుగజేసి యీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లల సమాచారం తప్పనిసరిగా నమోదు చేయడం, 18 ఏళ్లకు పైబడిన వారి సమాచారం అప్‌డేట్ చేయడం, పేర్లలో తప్పుల సవరణ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సచివాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వినతుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆలస్యంగా హాజరయ్యే అధికారుల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్టు కలెక్టర్ స్పష్టంచేశారు. ఒకటి రెండు సార్లు అవకాశం ఇస్తామని అప్పటికీ సరిదిద్దుకోనట్లయితే చర్యలు తప్పవన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్పష్టంచేశారు.

ప్రజల నుంచి 188 వినతులు స్వీకరణ

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 188 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 110 వినతులు అందగా, మునిసిపల్ శాఖకు 12, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖలకు 10 వంతున, డి.ఆర్.డి.ఏ.కు 23 వినతులు అందాయి.

రెడ్‌క్రాస్‌కు రూ.35 వేలు విరాళం ఇచ్చిన విశాలాక్షి

ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధిలో సి.సి.కెమెరాల ఏర్పాటుకోసం నా ఊరు విజయనగరం సంస్థ అధ్యక్షురాలు గుమ్మలూరు విశాలాక్షి రూ.35 వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. రెడ్‌క్రాస్ కు విరాళం ఇచ్చిన విశాలాక్షిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. పి.బాలాజీ, రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి కె.సత్యం, ప్రతినిధి ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 516 బి బైపాస్ రోడ్డు వెడల్పు తగ్గించాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎన్ హెచ్ 516 బి బైపాస్ రోడ్డు వెడల్పు తగ్గించి నేరుగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏపికేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. దీనికి మద్దతు తెలిపేందుకు విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మాట్లా డుతూ విశాఖ జిల్లా పెందుర్తి నుండి కొత్తవలస, ఎల్ కోట, ఎస్.కోట మండలాల్లో ఉన్న కొన్ని గ్రామాల గుండా బొడ్డవరం వరకు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల రైతుల భూములు, కొంతమంది ఇల్లు కోల్పోవడం జరుగు తుందన్నారు. చిన్న చిన్న పరిశ్రమలు ఈ రోడ్డు ప్రాంతంలో ఉన్నాయని పరిశ్రమల పనిచేస్తున్న కార్మికులు ఈ రహదారి గుండా ఎక్కువగా రాక పోకలు ఉన్నాయన్నారు. ఈ రోడ్డు కేవలం అరకు పర్యాటక ప్రాంతానికి వెళ్లే వారికి మాత్రమే ఉపయోగమన్నారు. కావున కావున ప్రస్తుతం ఉన్న రహదారిని విస్తరిస్తే సరిపోతుందని రైతులు ఇతర ప్రజల అభిప్రాయం అన్నారు. అక్కడ ఉన్న ప్రజల అభిప్రాయాలతో పని లేకుండా రోడ్డు వేస్తే 100 అడుగుల బైపాస్ రోడ్డు వేసుకోవాలన్నారు. భూ కన్వర్షన్ చేసుకున్న వారికి ప్రభుత్వ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కే బీముడు, కొత్తవలస, ఎస్ కోట తదితర గ్రామ ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో ప్రైవేటు ఇండోర్ స్టేడియాన్ని శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండోర్ స్టేడియంలో క్రికెట్, వాలీబాల్ వసతుల కల్పన కారణంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలువురు క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉందని ఆకాంక్షించారు. ఇప్పటికే ఎస్.కోట పట్టణం పేరు చెబితే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉన్నారని, రైల్వేతో పాటు ఇతర శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించారని గుర్తు చేశారు. క్రమం తప్పకుండా మీకిష్టమైన క్రీడలు సాధన చేయడం వల్ల శారీరక వ్యాయామం కూడా లభిస్తుందని, మెరుగ్గా రాణించిన క్రీడాకారులకు పేరు ప్రఖ్యాతులు, ఉద్యోగాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ఇండోర్ స్టేడియం నిర్మాణకర్తలను ఎమ్మెల్యే లలితకుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమనాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కె.మల్లేశ్వరరావు, వసంత వెంకటరమణ, సత్యారావు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

6 నెలలుగా బకాయి చెల్లించలేదు

విశాలాంధ్ర కథనంపై విద్యుత్ ఎఇ స్పందన

విశాలాంధ్ర-భోగాపురం: కూరగాయలు అమ్ముకునే జీవించే మహిళకు 41 వేలు వైద్యుత్ బిల్లు వచ్చిందని వచ్చిన కథనానికి భోగాపురం విద్యుతు ఎఇ మస్తాన్ వలి స్పందించి నులక జయలక్ష్మి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఆమె ఇంట్లో చాల విద్యుత్ ఉపకర ణాలున్నాయని, పరిమితికి మించి విధ్యుత్ వినియోగిస్తున్నారని అన్నారు. గత 6 నెలలుగా వారు విద్యుత్ బిల్లు చెల్లించకపోవడం వల్ల 41వేలు బిల్లు వచ్చిందని తెలిపారు. ఆ బిల్లు ఆమె తప్పక చెల్లించాలన్నారు. విద్యుత్ బిల్లులను అందరు సకాలంలో చెల్లించి తూర్పు తీర ప్రాంత విద్యుత్ సంస్థకు సహకరించాలని ఈ సందర్భంగా అయన కోరారు.

బీసీల రాజ్యాధికారానికి కేశన శంకర రావు కృషి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : బీసీ లు రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర రావు విశేష మైన కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అట్టాడ గ్రామంలో ఉన్న బి.ఎస్. ఆర్ వృద్ధాశ్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు.అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక ,రాజకీయంగా ఎదగాలన్నారు. వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బోబ్బాది చంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి అతవ సన్యాసిరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాటలను తప్పుగా వక్రీకరిస్తున్నారు

మండల టీడీపీ నేతల ఖండన

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేసిన వాఖ్యలను కొందరు తప్పుగా వక్రీరిస్తున్నారని మండల టీడీపీనేతలు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన జామిలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శులు వప్రిరమణ, దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ నేత కొత్తలి సూర్యారావు, సన్యాసినాయుడు, తెలుగుయువత నేత బండారు జగన్, కొత్తలి శ్రీనివాన్, పలువురు నేతలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ సమావేశంలో చర్చకు వచ్చిన భీమసింగి అంశంపై ప్రస్తుత పరిస్థితిని మంత్రి వివరించారని, అలాగే చక్కెర కర్మాగారం కాకపోతే మరో కర్మాగారమైన పెడతామని భరోసా ఇచ్చారన్నారు. జిల్లాలోని యువతకు ఎంతో అవసరమైన పరిశ్రమల ఏర్పాటుకు ఆయన కృషిచేస్తున్నారని వివరించారు. చెరుకు గురించి పూర్తిగా అవగాహన లేనివారుచ సైతం మంత్రి శ్రీనివాస్‌పై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో భీమసింగి కర్మాగారం పూర్తిగా మూసివేస్తామని ఎక్కడా చెప్పలేదని, ఒకవేళ అవసరమైతే ప్రత్యామ్నాయ పరిశ్రమ ఏర్పాట్లు చేయాలనే అభిప్రాయాన్ని తెలియజేసారన్నారు.

నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-వేపాడ/శృంగవరపుకోట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని అలాగే విజయనగరం జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం శృంగవరపుకోట నియోజకవర్గం మిగిలిందని కావున నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. సోమవారం శృంగవరపుకోటలోని పాత బస్టాండ్ ఆవరణలో గల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో పార్టీ సభ్యులు ఖండిపల్లి భీముడు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలుగా మిగిలి ఉన్న పెందుర్తి నుండి బొడ్డవర వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు, అలాగే పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులు రైతులతో చర్చించి రైతులకు నష్టం లేకుండా చూడాలని, అలాగే వేపాడ మండలంలో గల మారిక గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేయాలని, నియోజకవర్గంలో గల ప్రభుత్వ భూములను చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చూడాలని,అలాగే తాటిపూడి, రైవాడ రిజర్వాయర్ల నీరు రైతుల సాగుకు అందించే విధంగా కృషి చేయాలని, భీమ సింగి ఫ్యాక్టరీని పునరుద్ధరించి చెరుకు రైతులకు ఉపాధి కల్పించాలని,నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ అధికంగా జరుగుతుందని అక్రమ మైనింగ్ తవ్వకందారులపైదృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండికి పడకుండా చూడాలని, పలు అంశాలపై ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, (సిపిఐ) నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పల రాజులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కోట మండలం సిపిఐ పార్టీ సభ్యులు రామకృష్ణ శ్రీను సత్తిబాబులు, కొత్తవలస మండల కార్యదర్శి సిహెచ్ నారాయణ మూర్తి సిహెచ్ రాజు జగ్గయ్యలు, జామి మండల కార్యదర్శి కృష్ణ, సరోజినీ, లక్కవరపుకోట మండల కార్యదర్శి రామసత్యం, ఎర్రం నాయుడు,జగ్గారావుతదితరులు పాల్గొన్నారు.

నిరాడంబరతకు నిలువెత్తు రూపం కందాల

ఎమ్మెల్యే పూసపాటి అదితి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నిరాడంబరతకు ప్రతిరూపమైన భారత ప్రథమ లోక్‌సభ సభ్యులు కందాల సుబ్రహ్మణ్య తిలక్ జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని కంటోన్మెంట్లో కందాల సుబ్రమణ్య తిలక్ 104వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తిలక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదితి గజపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా తిలక్ ఫౌండేషన్ సమకూర్చిన స్కాలర్‌షిప్లను ప్రతిభావం తులైన పేదవిద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వివిధ సేవారంగాలలో పనిచేస్తున్న వారిని సత్క రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కె.ఎస్. తిలక్ తమ తాతగారైన పి.వి.జి.రాజు సమకాలి కులని పేర్కొన్నారు. సోషలిస్ట్ పార్టీ నేతగా అత్యంత నిరాడంబరమైన జీవితాన్ని గడిపి, నీతి, నిజాయి తీలకు ప్రతిరూపంగా నిలిచారని కొనియాడారు. తిలక్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫోరెస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గురుస్వామి కందాళ సాయి బాబా, కోశాధికారి కెవి రామకృష్ణ, కో-ఆర్డినేటర్ కొత్తలి ఎర్రి నాయుడు, ఫౌండేషన్ ప్రతినిధులు అట్టాడ హేమ సుందర్, కోట్ల సుగుణాకర రావు, గుమ్మలూరి విశాలాక్షి, ఎలిశెట్టి సురేష్, టి.డి.పి.నాయకులు పాలూరి రాజి నాయుడు , కొర్నాన రాజ్యలక్ష్మి , చిట్టి బాబు, తిలక్ మనుమడు కందాల కందాల నరేన్, తిలక్ కుటుంబ సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- వెయిట్ లిఫ్టింగ్ హాలు ప్రారంభం

- ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా వెయిట్ లిఫ్టింగ్ హాలును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛాన్సలర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యకు ఆటంకం కలగకుండా ప్రతి రోజు రెండు గంటలు క్రీడలకు కేటాయిస్తే క్రీడలలో కూడా మంచి అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ నేడు విద్యార్థులు ఖాళీ సమయాలలో మొబైళ్లకు అతుక్కుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రణాళికతో ముందుకెళ్లినపుడు వారు క్రీడలలో రాణిస్తారని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల మెదడు కూడా చురుగ్గా పనిచేస్తొందన్నారు. వత్తిడి తగ్గించుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అధికారులు, యాజమాన్యం ప్రోత్సాహంతోనే క్రీడాకారులను ప్రోత్సహించ గలుగుతున్నామన్నారు. అంతర్జాతీయ రిఫరీ ఆర్.వి.ఎల్.ఎన్. రత్నాకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించినపుడే వారు పతకాలు సాధించగలరని అన్నారు. క్రీడాకారులకు తమవంతు పూర్తి సహకారం అంది స్తామన్నారు. ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కె.సూర్య నారాయణ మాట్లాడుతూ క్రీడల ద్వారానే ఆయా వ్యక్తులకు వేగంగా గుర్తింపు రావడానికి అవకాశం ఉందన్నారు. ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి.వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా క్రీడాకారులకు టి.ఎ, డి.ఎ వంటి ప్రోత్సాహకాలను ఇవ్వడం లేదన్నారు. గతంలో క్రీడాకారులకు రాయితీపై రైలులో ప్రయాణించే అవకాశం ఉండేదని నేడు ఆ రాయితీలను ఎత్తివేశారని అన్నారు. ప్రభుత్వాల నుంచి క్రీడాకారులకు, క్రీడా సంఘాలకు ఆర్థిక సాయం అందకపోవడం వల్ల క్రీడాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి బి.సూరిబాబు, జిల్లా అధ్యక్షురాలు బి.లక్ష్మి నరేంద్ర, కార్యదర్శి చల్లా రాము పాల్గొన్నారు. అతిథులందరికీ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ చేతుల మీదుగా అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ పాల్గొన్నారు.

అత్యాచార ఘటనపై డిసిఎంఎస్ మాజీ చైర్‌పర్సన్

డా॥ అవనాపు ఖండన

విశాలాంధ్ర-విజయనగరం: ప్రశాంతతకు మారు పేరు అయిన విజయనగరం జిల్లాలో ఆరునెలల చిన్నారి పై అత్యాచారయత్నం సంఘటన పై ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డిసిఎంఎస్) మాజీ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటనను ఆమె తీవ్రంగా ఖండించారు. ముక్కుపచ్చలారని పసిపాప పై అత్యాచారయత్నం చేసిన నిందితుడి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని, ఆడపిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తగా ఉండాలని కోరారు. బాధిత బాలిక కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, బాలిక ఆరోగ్యస్థితి మెరుగుపడి, చక్కటి ఆరోగ్యంతో తల్లిదండ్రుల చెంతకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

చలపతి స్కూల్ లో గోగ్రీన్ కార్యక్రమం

విశాలాంధ్ర-డెంకాడ: పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మండలంలోని పెదతాడివాడ చలపతి పాఠశాలలో సోమవారం గో గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గో గ్రీన్ పేరిట విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎల్ . కృష్ణమూర్తి , పాఠశాల ప్రిన్సిపాల్ బి.. సతీష్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, అకాడమిక్ డీన్ భువన్ కుమార్, ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య ,జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థు పాల్గొన్నారు.

నగరపాలక కార్యాలయంలో 14 వినతులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదిక నకు 14 వినతలు వచ్చాయి. పలువురు తమ సమస్యలను వెల్లడిస్తూ వినతి పత్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడునకు అందజేశారు. ఆయా వినతుల పరిష్కారానికై సంబంధిత విభాగ అధికారులకు కమిషనర్ ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగానికి 7 ,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, శానిటేషన్ కు సంబంధించి 2, హౌసింగ్ సంబందించి 1 వినతులు అందాయి. సిబ్బంది వినతులను స్వీకరించిన కమిషనర్ ఎంఎం నాయుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజల నుండి వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేదిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అమ్మాజీ రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఈఈ కె.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా కార్యదర్శి మజ్జి శ్యాంసుందర్

విశాలాంధ్ర-బొబ్బిలి: జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం తరఫున వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చం నాయుడు ని వారి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం తరఫున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ని వారి గ్రామంలో బొబ్బిలి వ్యవసాయ శాఖ ఏడిఏ మజ్జి శ్యాంసుందర్, కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ అధికారి ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమల ఏ విధముగా చూసి వ్యవసాయ శాఖ మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఈ నెల 23వ తారీకు నుంచి ప్రారంభించే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా రైతులు తీసుకువెళ్లి రైతులకు మంచి సూచనలు సలహాలు కూడా అందించవలసిందిగా ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సంఘం కార్యదర్శి మజ్జి శ్యాంసుందర్ అధ్యక్షులు ప్రకాష్ కోశాధికారి బి శ్యామ్ కుమార్ ఉపాధ్యక్షులు మడక సూరి నాయుడు వ్యవసాయ అధికారి ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమల ఏ విధముగా చూసి వ్యవసాయ శాఖ మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఈ నెల 23వ తారీకు నుంచి ప్రారంభించే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా రైతులు తీసుకువెళ్లి రైతులకు మంచి సూచనలు సలహాలు కూడా అందించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి సంఘం కార్యదర్శి మజ్జి శ్యాంసుందర్ అధ్యక్షులు ప్రకాష్ కోశాధికారి బి శ్యామ్ కుమార్ ఉపాధ్యక్షులు మడక సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: విజయనగరం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ అంబేద్కర్‌ని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయానికి చర్యలు

లైంగిక దాడికి గురైన బాలికను రాష్ట్ర ఎస్‌టీ కమిషన్ చైర్మన్ డా శంకరరావు, జెడ్పీ చైర్మన్ మజ్జి పరామర్శ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : లైంగిక దాడికి గురైన బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఎస్.టి కమిషన్ తరఫున ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు రాష్ట్ర ఎస్‌టీ కమిషన్ చైర్మన్ డా డి వి జి శంకర రావు తెలిపారు. రామభద్రపురం లో లైంగిక దాడికి గురై స్థానిక ఘోష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించే నిమిత్తం రాష్ట్ర ఎస్ టీ కమిషన్ చైర్మన్ డా డివిజి శంకరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు లు సోమవారం ఆసుపత్రిని సందర్శించి పసికందు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పాప ఆరోగ్యం బాగుందని, ఈ రోజు డిశ్చార్జ్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇంటి వద్ద మెరుగయ్యే వరకు వైద్యం అందిం చాలని, ఐసిడిఎస్ శాఖ నుండి బాలిక పూర్తిగా కోలు కున్న వరకు పర్య వేక్షించాలని సూచించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ పసికందు పై లైంగిక దాడి తో సభ్య సమాజం సిగ్గుపడుతోందని, నేరస్తుని వెంటనే పట్టుకున్నప్పటికీ శిక్షలు కఠినం గా ఉండాలని, అప్పుడే ఇలాంటి చర్యలు చేసేవారికి భయం కలుగుతుందని డా. శంకర రావు తెలిపారు. పొక్సో చట్టం క్రింద గత ఏడాది 34 వేల కేసు లు నమోదు కాగా ఇంకనూ 1లక్ష 30 వేల కేసు లు కోర్ట్ లలో పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కేసుల విషయం లో సత్వర తీర్పులు, సత్వర శిక్షలు అమలు చేసేలా పోలీస్ లు, న్యాయస్థానాలు సహకరించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో చర్చించి జిల్లా పరిషత్ నుండి బాధిత కుటుంబానికి భరోసా నిచ్చేలా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పొక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయవలసి ఉందని పేర్కొన్నారు. తక్షణ మెరుగైన వైద్యం అందించడం తో బాలిక కొలు కుందని, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్ప రావు, జిల్లా పరిషత్ 5వ కమిటీ ఛైర్పర్సన్ శాంతకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర రావు, ఐ సి డి ఎస్ పి డి శాంతకుమారి, ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్, గైనకలాజిస్ట్ డా.అరుణ శుభ శ్రీ, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజాసమస్యల వేదిక నిర్వహిస్తాం : ఎంపీడీఓ కే. నిశ్చల

విశాలాంధ్ర-వేపాడ : మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.నిశ్చల తెలిపారు. జిల్లా కలెక్టర్ అలాగే మెజిస్ట్రేట్ విజయనగరం బి.ఆర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు నిర్వహించబోయే ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలో గల అన్ని శాఖల అధికారులు హాజరవుతారన్నారు.కావున మండలంలో గల ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉన్నందున మీయొక్క సమస్యలను నేరుగా పరిష్కరించుకోవాల్సిందిగా ఆమె కోరారు.

గ్రామ స్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసందర్శన

- వారంలో ఒకరోజు మండల అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించాలి

- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : గ్రామ, వార్డు స్థాయిలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో జిల్లాలో యీ గురువారం నుంచి గ్రామ, వార్డు సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుదుతున్నట్టు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. మండల నోడల్ అధికారి నేతృత్వంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఇతర మండలస్థాయి అధికారులతో కూడిన బృందం ప్రతి గురువారం మండలంలోని ఒక గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని మండల స్థాయిలో పరిష్కరించదగిన వాటిని అక్కడే పరిష్కరించాల్సి వుంటుందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని వాటిని జిల్లా స్థాయి అధికారులకు నివేదించాల్సి వుంటుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ జిల్లా అధికారులతో నేరుగా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో జిల్లా, మండల అధికారులు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సూచనలు, దిశానిర్దేశం చేశారు. గ్రామ వార్డు సందర్శనకు వెళ్లే అధికారులు ఆయా గ్రామం లేదా వార్డులోని అన్ని ప్రభుత్వ సంస్థలను సందర్శించి ఆయా సంస్థల పనితీరును, ఆ సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించాలన్నారు. గ్రామంలోని వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది అందిస్తున్న సేవలను, వారి పనితీరును సమీక్షించాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలించి మెరుగుపరచడం, తాగునీటి సరఫరా, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వాటిని మెరుగుపరిచే దిశగా గ్రామ సందర్శనలో చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో పాఠశాలలు సందర్శించి అక్కడ మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, మెనూ అమలు, విద్యార్థుల విషయ పరిజ్ఞానం పరీక్షించడం, స్కూల్ కిట్లు పంపిణీపై ఆరా తీయడం వంటి అంశాలపై సమీక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో మందుల లభ్యత, ప్రసవాలు, ఓపి, వర్షాకాల వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సమీక్షించాలన్నారు. వీటితోపాటు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, రైతుసేవ కేంద్రాలు, రేషన్‌షాపులు తదితర సంస్థల పనితీరు, వాటి ద్వారా అందుతున్న సేవలను సమీక్షించి నివేదించాలన్నారు. పట్టణాల్లోనూ మునిసిపల్ కమిషనర్ నేతృత్వంలో అధికారుల బృందం ప్రతి గురువారం ఒక వార్డులో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. ఆయా నోడల్ అధికారులు యీ గురువారం నుంచి తమకు కేటాయించిన మండలాల్లో యీ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, మండల అధికారుల బృందం ప్రతి నెలలో ఒక గురువారం నాడు తమ మండల పరిధిలోని ఒక సంక్షేమ హాస్టల్‌లో రాత్రి బస చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తమ పర్యటనలో భాగంగా ఆయా హాస్టల్‌లోని స్థితిగతులను తెలుసుకొని అక్కడి పరిస్థితులను చక్కదిద్దాలన్నారు. ఆయా హాస్టళ్లలో అవసరమైన వసతులపై జిల్లా స్థాయికి నివేదించాలని ఆదేశించారు. ఏ గ్రామంలోని ఇసుకను అక్కడే వినియోగించాలి. మూడో ఆర్డరు ఇసుక రీచ్‌ల నుంచి గ్రామాల్లో స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుక వినియోగించేందుకు అనుమ తించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇతర గ్రామాలకు తరలించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించే అంశంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఎక్కడా నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని సూచిం చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఇన్‌చార్జి డి.ఆర్.ఓ. సుమబాల, జిల్లా అధికారులు పాల్గొన్నారు

ఘనంగా కోట్ల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మెరక ముడిదాం: చినబంటుపల్లి గ్రామంలో సోమవారం మాజీ జడ్పిటిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల వెంకట్రావు జన్మదిన వేడుకలను మండల వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కోట్ల విశ్వేశ్వరరావు పుట్టిన రోజు నాడు ఆయన కేక్ ను కట్ చేసరు అనంతరం ఒకరికొకరు కెక్ ను పంచుకున్నారు. అనంతరం లోకల్‌లో ఉన్న స్కూల్‌కి వెళ్లి విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు బిస్కెట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బూర్లె నరేష్ కుమార్, ఇప్పలవలస సర్పంచ్ బెహరా రామలింగేశ్వరరావు, పల్లె కృష్ణమూర్తి నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీపై కొబ్బరి, మామిడి, జీడిమామిడి మొక్కలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు రాయితీపై కొబ్బరి, మామిడి, జీడిమామిడి మొక్కల పంపిణీ జరుగుతుంది. కావలసిన వారు పెదఖండేపల్లి రహదారిలో గల గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) సంస్థను సందర్శించవచ్చునని లేదా 9391138665 నెంబరుకు దయల్ చేసి సంప్రదించవచ్చునని జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ సోమవారం తెలియజేసారు. మొక్కల పంపిణీ కార్యక్రమంలో టెక్నో విలేజ్ వ్యవస్థాపకుడు చదరం గణేష్, కొప్పాక ఈశ్వర్రావు పాల్గొన్నారు.

విజయనగరం జోన్ టీముకు ఎంపికైన ఎస్.కోట డిపో మేనేజర్, ఇద్దరు కండక్టర్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఢిల్లీలో సెప్టెంబర్ నెల 2024లో నిర్వహించనున్న ఆలిండియా పబ్లిక్ రవాణా మీట్ పోటీలకు ఏపీఎస్ఆర్టీసీ తరపున పాల్గొనేందుకు విశాఖపట్నంలో ఆదివారం నిర్వహించిన ఎంపికలో విజయనగరం జోన్ టీముకు ఎస్.కోట ఆర్టీసీ డిపో ఉద్యోగులు పలువురు ఎంపికయ్యారు. ఆఫీసర్ల కేటగిరిలో 1000 మీటర్ల ఫాస్ట్ వాకింగ్ విభాగంలో డిపో మేనేజర్ కె.రమేష్, జావెలిన్ త్రో విభాగంలో జి.ఎస్.కుమార్ (కండక్టర్), 400 మీటర్లు పరుగు విభాగంలో కె.ఎస్. కుమార్ (కండక్టర్) ఎంపిక అయినట్లు డిపో మేనేజర్ కె.రమేష్ సోమవారం తెలియచేశారు. జోనల్ స్థాయిలో ఎన్నికైన వారికి ఆగష్టు 3వ తేదిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు విజయవాడలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఎంపికైన ఉద్యోగులను పలువురు ఉద్యోగులు అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

పని ప్రదేశాలల్లో మహిళలకు లైంగిక వేధింపులు అరికట్టేందుకే ప్రత్యేక చట్టం పోస్

విశాలాంధ్ర-డెంకాడ: మహిళలు పనిచేస్తున్న ప్రదేశాలలో లైంగిక వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం (పోస్)చట్టాన్ని ఏర్పాటు చేసినట్లు శిశు సంక్షేమ శాఖ సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో రామారావు ఎంపీడీవో ఏ లవ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు (పోస్) యాక్ట్ 2013 మిషన్ శక్తి తదితర అంశాలపై వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు పదిమంది అంతకన్నా తక్కువ ఉన్న మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు ఇందులో భాగంగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న ప్రతి కార్యాలయంలో వారు తమ సమస్యలను బహిర్గతంగా చెప్పలేకపోవచ్చు అన్న ఉద్దేశంతో ఫిర్యాదులు బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఇన్చర్జి ఎంఈఓ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సూపర్వైజర్ ఏ సత్యవతి పి శైలజ రాణి పాల్గొన్నారు.

ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గంగన్నపాడు గ్రామం లో రైతు భరోసా కేంద్ర సిబ్బంది చొక్కాపు కృష్ణ సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు నా పరిధి లో 12 టన్నుల యూరియా, 12 టన్నుల డిఎఫ్ ఈ రైతులకు గంగన్నపాడు రైతు భరోషా కేంద్రం ద్వారా అందజేశామని అన్నారు. రైతులకు సకాలంలో కావలసిన వరి విత్తనాలు కేంద్రం ద్వారా పంపిణీ చేసామని, గవర్నమెంట్ ఇచ్చిన ఎరువులను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని, రైతులు ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని చొక్కాపు కృష్ణ రైతులను కోరారు.

ప్రమాదాలపై అవగాహన ర్యాలీ నిర్వహించిన సీనియర్ సివిల్ జడ్జి వివేక్ ఆనంద్ శ్రీనివాస్

విశాలాంధ్ర-రాజాం : మండల న్యాయ సేవా సంస్థ, రాజాం ఆధ్వర్యంలో తేదీ 15-07-2024న ఉదయం గం.9.30 లకు ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణం (హెల్మెట్) ధరించడమువలన కలిగి ప్రయోజనలు, ధరించకపోవడము వలన కలిగే అనర్థాలు, మోటారు వాహనాల చట్టము దానికింద రూపొందించిన నియమ నిబంధనలు అనే ప్రత్యేక అంశములపై- రాజాం టౌన్, రూరల్ ఎక్సైజ్ పోలీసుల సహకారంతో రాజాం కోర్ట్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి సి. హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ అధ్యక్షతన ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారాన్ని ప్రదర్శించడం జరిగింది. ర్యాలీలో పాల్గొనడానికి ముందుగా న్యాయమూర్తులు పై అంశములను తెలియజేసే కరపత్రాలను విడుదలచేశారు. ఈ ర్యాలీలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులు, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ సిబ్బంది, మండల న్యాయ సేవ సంస్థ సిబ్బంది ఈ ర్యాలీలో అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి సి. హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడమువలన రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, చిన్న నిర్లక్ష్యము ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని అన్నారు. మనం జాగ్రతలు పాటిస్తే మన కుటుంబ సభ్యులకే కాకుండా తోటివారికి కూడా మేలు చేసిన వారిమవుతామని అన్నారు. నేటికాలములో యువత మితిమీరిన వేగముతో వాహనాలను నడపడము చూస్తున్నామని, లైసెన్స్ లేనిదే వాహనాలను నడపరాదని, ట్రాఫిక్ రూల్స్ను అందరూ పాటించాలని కోరారు. మనము అవగాహన కలిగి ఉండడమే కాకుండా మన కుటుంబ సభ్యులకు, పిల్లకు అవగాహన కల్పించాలని, ప్రమాదలను అరికట్టాలని అన్నారు. అంతేకాకుండా అతివేగము ప్రమాదకరమని, మద్యము సేవించి వాహనాలను నడుపరాదని, లైసెన్స్ లేనిదే కూడా వాహనాలను నడుపరాదని అన్నారు. మైనర్లు వాహనాలు నడపడము చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ ర్యాలీలో హెల్మెట్ ధరించడమువలన కలిగే ప్రయోజనములు, ట్రాఫిక్ రూల్స్, తదితర అంశములపై పాల్గొన్న వారందరు ప్లకార్డులు ప్రదర్శించి వివాదాలు చేశారు. ఈ ర్యాలీలో జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ సాయి తేజ, రాజాం టౌన్ ఎస్సై వై.రవికిరణ్, రాజాం ఎక్సైజ్ ఎస్ ఐ ఎస్.చంద్రశేఖర్ రావు, ఆర్.ఏ.వలస ఎస్ ఐ ఈ. శ్రీనివాసరావు, రాజాం బార్ అసోసియేషన్ అధ్యకులు రామి నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఈ.సి.హెచ్.జయదేవ్, మాజీ ప్రెసిడెంట్ కె.రమణ మూర్తి, సెక్రెటరీ వై. ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఏం. శ్రీనివాసరావు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది, రాజాం రెడ్ క్రాస్ మెంబర్ పి. చైతన్య కుమార్, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కె.సాయి ప్రశాంత్ కుమార్, నీలకంట యాదవ్, శ్రీ విద్యానికేతన్ కరెస్పాండెంట్ గట్టి పాపారావు,రాజాం టౌన్, రూరల్, ఎక్సైజ్, సంతకవిటి మరియు ఆర్.ఏ.వలస పోలీసు సిబ్బంది, శ్రీచైతన్య, రంగుముద్ర, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విధార్థిని విద్యార్థులతో పాటుగా ఇతర కళాశాలల విదార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకి కరపత్రాలను పంపిణీ చేశారు.

15 లక్షల కోట్ల అప్పులు ఊబిలో రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వంలో వ్యవస్థలు అన్ని నిర్వీర్యం

వ్యవసాయరంగం పూర్తిగా నిర్వీర్యం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రం 15 లక్షల కోట్ల లోటు బడ్జెట్లో ఉందని చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ చిన్న బెండు అయ్యాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో ఎక్కడ చూసినా డొల్లతనం తేటతనవుతుందన్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు ప్రధాన శాఖలను సమీక్షించగా ప్రతి శాఖ నిర్వీర్యం అయిందని. నారా చంద్రబాబు నాయుడు సమీక్షించిన ప్రతి శాఖ ను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని తేటతెల్ల మైందని అన్నారు. ఈ మేరకు సమీక్షించిన ప్రతి శాఖ వివరాలు పై శ్వేత పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారని ఆయన అన్నారు. ఇంత లోటులో ఉన్నప్ప టికీ కూడా రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థవంతంగా నడిపించగల శక్తియుక్తులు , సామర్థ్యం ఒక చ ం ద్ర బా బు నా య ు డ ు కే ఉన్నాయని ఆయన అన్నారు . జులై 1న పెంచిన పెన్షన్లను ఇచ్చిన మాట మేరకు ప్రతి ఒక్కరికి పంపిణీ చేశామని ఆయన అన్నారు. ఉద్యోగుల జీతాలు పెన్షన్లు తదితర అన్ని ఎయ్యాలి కలుపుకొని పదివేల కోట్ల రూపాయలు సమకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కింది అన్నారు. రాష్ట్రంలో సమీక్ష చేస్తున్న ప్రతి విభాగంలోనూ అవినీతి కుంభకోణం బయటి పడుతూనే ఉన్నాయని ఇంకా ఎన్ని అవినీతి కుంభకోణాలు విలువలోకి వస్తాయో చూడాల్సి ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు. రౌతు నారాయణరావు గవిడి నాగరాజు మహంతి అప్పలనాయుడు సేనపతి శ్రీనివాసరావు ఇజ్జురోతు రాంబాబు మహంతి అప్పలనాయుడు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాసరావు చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బల్లంకి విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షుడిగా దేగల

పోలీసుల సహకారంతో ప్రశాంతంగా జరిగిన ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన బల్లంకి గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బల్లంకి గ్రామంలో గల విశాఖ డెయిరీ పాల సంఘం అధ్యక్ష ఎన్నికకు సంబంధించి సోమవారం నిర్వహించిన ఎన్నికలో దేగల ఈశ్వరరావు విజేతగా నిలిచారు. పాల సంఘం అధ్యక్ష స్థానం కోసం టీడీపీ నుంచి దేగల ఈశ్వరరావు, వైసీపీ నుంచి బొడ్డు శ్రీనివాసరావులు పోటీపడగా దేగల ఈశ్వరరావుకు 77మంది పాల ఉత్పత్తి దారులు మద్దతుగా నిలవగా బొడ్డు శ్రీనివాసరావుకు 71మంది ఉత్పత్తిదారులు మద్దతు పలికారు.ఆరు ఓట్ల తేడాతో దేగల ఈశ్వరరావు గెలుపొందినట్లు విశాఖ డెయిరీ అధికారులు ప్రకటించారు. అలాగే ముందస్తు ఒప్పందం ప్రకారం గెలిచిన వర్గానికి ఆరుగురు డైరెక్టర్లు, రెండో వర్గానికి 4గురు డైరెక్టర్లు చొప్పున ఎంపిక చేసి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. వీరిలో దేగల ఈశ్వరరావు అధ్యక్షుడుగాను, పత్రాన సత్తిబాబు, గుమ్మడి ఈశ్వరరావు, మారడబూడి నాగమ్మ, గొర్లె శ్రీను, తాడాన ముత్యాలు, కండిపల్లి రమణ, కణితి ఆశీర్వాదం, పల్లి ఈశ్వరరావు, దేగల రమణమ్మ తదితరులను బోర్డు డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. కాగా ఈ ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్, స్టేషను సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు అందించిన సహకారం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

కేజీహెచ్ ఆసుపత్రి సమీక్ష లో మ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విశాఖ ఆంధ్ర మెడికల్ కాలేజీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేజీహెచ్ సమీక్ష సమావేశంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సోమవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు తగదు

మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి నిశ్చల

విశాలాంధ్ర-వేపాడ: పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు తగదని ఎంపీడీవో నిశ్చల అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం 3 కొత్త చట్టాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.వాటిలో భారతీయ న్యాయ సంహిత చట్టం,భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టం,భారతీయ సాక్ష్య సంహిత చట్టాల ప్రకారం మహిళలపై లైంగిక వేధింపులు చేసిన వారిపై కఠిన శిక్షలు ఆపాదించడం జరుగుతుందన్నారు.ఈ మేరకు మండలంలోని పని ప్రదేశాలలోను, గ్రామస్థాయిలోనూ, లైంగిక వేధింపుల పైన చట్టాలు పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ సత్యం,ఎంఈఓ బాల భాస్కరరావు,డాక్టర్ ధరణి, ఎస్సై రాజేష్,ఐసిడిఎస్ ఏసీడీపీఓ లక్ష్మీబాయి ,సూపర్వైజర్లు కామేశ్వరి, భాగ్యవతి,విజయనగరం వన్ స్టాక్ సెంటర్ నుండి కె.రమాదేవి,అంగన్వాడీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

శ్రీసూర్య ల్యాబ్ యజమాని సూర్యారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సమాజం నుంచి ప్రతి ఒక్కరిమి లాభం పొందుతున్నామని, సమాజ శ్రేయస్సుకు ఎదో ఒక రూపంలో పాటుపడాల్సిన అవసరం అందరిపై ఉందని శ్రీసూర్య ల్యాబ్ యజమాని దొడ్డి సూర్యారావు పిలుపునిచ్చారు. తన కుమార్తె డి.మేఘన పుట్టినరోజు పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినిలకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్ ను హెచ్.ఎం టి.విజయలక్ష్మికి సూర్యారావు, వారి కుటుంబ సభ్యులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు చెప్పినట్లు సొంత లాభం కొంతమానుకొని పొరుగు వారికి తోడ్పడ ఓయ్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని సేవా భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎన్ఇఆర్ కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయనగరం : ఎచ్చర్ల ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత తొలిసారిగా విజయనగరం బిజెపి కార్యాలయానికి వచ్చిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నడికుడిటి ఈశ్వరరావు కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఎన్నికల లో ఈ శ్వరరావు ,కూటమి తరుపున శాసన సభకు పోటీ చేసి అఖండ మెజారిటీ తో గెలుపొందారు.ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత సోమవారం ఆయన తొలిసారిగా విజయనగరం కార్యాలయం వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని పార్లమెంట్ కన్వీనర్ శంభర లక్ష్మీనరసింహం , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇజ్జాడ శ్రీనివాస్ , రాజేష్ వర్మ గారు, జాతీయ కౌన్సిల్ సభ్యులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి ,పానంగిపల్లి అశోక్ , ఇమ్మంది సుధీర్ ఇప్పిలి గోపాలకృష్ణ ,, కంది సీతారాం , గిరి, మజ్జి రమేష్ ,, కూర్మారావు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఎంపీ శ్రీభరత్ ను కలిసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఎంపీటీసీలు, నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఎంపీ శ్రీభరత్ కు నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. కొద్దిసేపు మండలంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఎంపీ దృష్టికి వైస్ ఎంపీపీ సుధారాజు తీసుకెళ్లినట్లు సమాచారం.

విద్యార్థికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఉన్నత చదువులు చదివేందుకు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా ఆర్యవైశ్య చారిటీ గ్రూప్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ అన్నారు. సోమవారం గ్రూపు కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య,వైద్యం,వివాహం మూడింటికీ గ్రూప్ సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. వరదా శ్రీనివాసరావు కుమార్తె వరదా కామేశ్వరి కి ఉన్నత చదువులు చదివేందుకు రూ20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి లో నూతముగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప ఆలయం నిర్మాణం నిమిత్తం రాజాం కు చెందిన జనసేన పార్టీ నాయకుడు పొగిరి సురేష్ కుమార్, కృష్ణవేణి యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అప్పికొండ అధిబాబు, ఎస్ వి జి శ్రీనివాసరావు,,గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవిశంకర్, దిలీప్ కుమార్ ధనుక, గురుస్వామి గుడ్ల శ్రీనివాసరావు,ఒమ్మి రమేష్,గొల్ల స్వామి లకు, 100000 లక్ష రూపాయలు నగదును సోమవారం అందజేశారు.

శాశ్వత అన్నదాన పథకానికి రూ.10వేలు వితరణ

విశాలాంధ్ర చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం జి ఆగ్రహారమునకు చెందిన తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు రౌతు నారాయణరావు తన సమీప బంధువు జ్ఞాపకార్థం వర్ధంతి సందర్భంగా పదివేల రూపాయలు నగదును శాశ్వత అన్నదాన పథకానికి అందజేశారు. రౌతు నారాయణరావు బంధు జగదాంబ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి పట్టణంలో గల శ్రీ బాపూజీ వృద్ధాశ్రమం నాకు శాశ్వత అన్నదాన పథకమునకు పదివేల రూపాయలు వృద్ధాశ్రమం నిర్వాహకులు కోట్ల లక్ష్మణరావు నకు సోమవారం స్థానిక వృద్ధాశ్రమమునందు అందజేశారు.

ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారలేదు

సీనియర్ జర్నలిస్టు ఎలిశెట్టి సురేష్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారలేదు అని సీనియర్ జర్నలిస్టు ఎలి శెట్టి సురేష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు చేసిన దారుణాలు, దోపిడీల పై జర్న స్టుల గా తమ గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ళ స్థలాలు వైసిపి నాయకులు కబ్జా చేసినా అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనిరాష్ట్ర నాయకులు పి ఎస్ ఎస్ వి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అక్రిడేషన్ ఉన్న వారందరికీ ఆహ్వానం తో పాటు వివరాలు తెలియ జేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ అక్రిడేట్, నాన్ అక్రి డేట్ వారికి వర్తింప జేయాలని కోరారు. కే ఎల్ పురం వద్ద జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కబ్జాపై చర్యలు తీసుకోవాలని, అర్హులై వారందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్య క్రమం లో రాధా కృష్ణ , అప్పారావు, ఎం ఎస్ ఎన్ రాజు, వై ఎస్ పంతులు,బి.డేవిడ్ రాజు, దత్తు, నాగరాజు, శంకర్, మణికంఠ, రాజేష్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బెల్టులు పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన స్కూల్ బ్యాగులు షూస్ రైతులను అధికారు తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నాయకులు పాఠశాల విద్యార్థులకు కంపెనీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గడే సన్యాసప్పల నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహ మూర్తి, గడే సత్యనారాయణ, కలిశెట్టి రాము నాయుడు,కక్కి భీమరాజు,గడే రామకృష్ణ,గొర్లె బోగియ్య,మజ్జి వెంకటరమణ మూర్తి, మండల అప్పారావు,మజ్జి శివ,మేకల ఈశ్వరరావు,గడే చిన్న,పిసిని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం

పేజీ : 3

మంగళవారం 16, జులై 2024

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించండి

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్త చేదారం తొలగించండి బాబు. తహసీల్దార్ కార్యాలయం లో అధికారులు కూర్చున్న గదుల పక్కనే ఆఫీస్ చుట్టూ ఇలా చెత్త చేదారం పేరుకుపోవడం వలన దోమలు, ఈగలు తయారై అధికారులకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పరిశుభ్రం గా లేకపోతే ఎలా అని, వివిధ గ్రామాలనుండి ఆఫీస్ పని మీద వచ్చిన ప్రజలు ఇలా పారిశుద్ధ లోపం వలన అక్కడే మలమూత్రాలు చేస్తున్నారు అని, అలాంటప్పుడు ఆ చెత్తలో ఉన్న దోమలే అధికారులు రోజంతా ఆ సీటుల్లో కూర్చుండేటప్పుడు కుడుతున్నాయి అని అటువైపు చూసిన పలువురు అనుకుంటున్నారు. అధికారుల ఆరోగ్యం కాపాడే భాద్యత దృష్టిలో పెట్టుకుని చుట్టు పేరుకుపోయిన చెత్తను తొలగించాలి అని పలువురు ఆఫీస్ కు వచ్చిన ప్రజలు అంటున్నారు.

పశువుల షెడ్ లబిల్లులు కోసం రైతులు ఎదురుచూపులు

విశాలాంధ్ర-వంగర: మండలంలో (పశువుల) గోకులాల షెడ్ బిల్లులు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.గతంలో నిర్మించి న గోకుల షెడ్ లకు బిల్లులు చెల్లించక రైతులు తీవ్ర ఆందోలన వ్యక్తంచేస్తున్నారు. మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో సుమారుగా 150 వరకూ గోకులం షెడ్ నాడు తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో 2018-19 లో నిర్మించారు.అప్పట్లో మంజూరైన ఈమండలం నకు ఈ షెడ్ లుమంజూరు కావటం,రైతులు వాటిని పూర్తి చేసినప్పటికీ బిల్లులు కాక రైతులు ఇంతవ రకూ చెల్లించక పోవటంరైతులు ఇబ్బందులు ఆశ,నిరాశతో ఉన్నారు.ఇందులోకొన్ని గ్రామాల్లో కొంత మంది రైతులకుమొదటిబిల్లులు చెల్లింపులు చేశారు. అనంతరం ప్రభుత్వం మారటంతో గోకులం షెడ్ కు పూర్తిగాబిల్లులు నిలిపివేశారని రైతులు మండి పడుతూ వస్తున్నారు.నాడు ఒక్కొక్క షెడ్ కు 60 వేలు వంతున బిల్లులు కొన్నింటికి చెల్లించి,కొన్ని గోకులం షెడ్ లకు పూర్తిగా బిల్లులు చెల్లించక రైతులు ఆందోలనచెందు తున్నారు.మండలం ఒక్క మగ్గూరు రెండు గ్రామాల్లో చూసు కొంటె 8వరకూ షెడ్ లునిర్మించారు.నాడుఒక్కొక్క షెడ్ నిర్మాణంనకురూ.1.50 యలు అంచనా వ్యయంతో మంజూరు కావటంతో,మంజూరైన మేరకు ఈ గోకులం షెడ్ లను పూర్తి చేశారు. ఇపుడు రాష్ట్రం లో తెలుగు దేశం పార్టీ,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అధికారం చేపట్టటంతో రైతుల్లో ఆశలు మొదల య్యాయి.బిల్లు లు కోసం షెడ్ లు నిర్మించిన రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రం లో అధికార ప్రభుత్వం షెడ్ ల నిర్మాణం నకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఈ మేరకు రైతులు షెడ్‌లు కోసం,యాదవులు గొర్లు షెడ్ లురాష్ట్రవ్యాప్తంగాపశు పోషకులనుప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఓ ప్రకటన లో తెలిపారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్ల నిర్మాణానికి అర్హులందరికీ రాయితీలు అందిస్తామని వెల్లడించారు. పశువుల షెడ్లకు 90 శాతంరాయి తీతో గరిష్ఠంగా రూ.2.30లక్షలు, గొర్రెలు/మేకల షెడ్లకు 70వేలు రాయితీతో రూ.2.30లక్షలు కోళ్ల షెడ్లకు 70వేల రాయితీతో రూ.లక్షా32వేల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేస్తామని, రాయితీ పోగా, మిగతా విలువను లబ్దిదారులు భరించాలల్సి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో త్వరలో అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలుపథకం అమలు చేయనున్నట్లు సంబంధితమంత్రి వివరించిన విషయంవిధితమే.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలి...లోక్ సత్తా!

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురంలో జరిగిన అమానుష ఘటన చూస్తే మనం అసలు సభ్య సమాజంలో ఉన్నామా? అనే ఆవేదన, బాధ కలుగుతుందని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు ఒకసారి గమనిస్తే బాపట్లలో, కర్నూలులో, అనకాపల్లిలో, రామభద్రపురంలో వరుసగా ఆడపిల్లలపై జరుగుతున్న ఈ జుగుస్సాకర ఘటనలు చూస్తుంటే అసలు రాష్ట్రంలో ఆడ పిల్లలకు రక్షణ అనేది ఉందా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. ఇలాంటి ఘటనలకు ముఖ్యకారణం యువత, పెద్దవారు మద్యానికి, గంజాయికి, మత్తు పదార్థాలకు బానిస అయి ఆ మత్తులో విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని. ఇలాంటి నిందుతుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించి, బాధితులకు సత్వర న్యాయం అందించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విచ్చలవిడి మద్యం అమ్మకాలను తగ్గించాలి, బహిరంగ మధ్యపానం నిషేధించాలని గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని. బొబ్బిలిలో పాత బొబ్బిలి వెళ్లే రహదారిలో గుడి, బడికి దగ్గరగా మద్యం దుకాణం ఏర్పాటు చేసారని ఆనేక మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆ రహదారిలో ఉదయం పదకొండు గంటల నుండి బహిరంగంగా మద్యం తాగినా అడిగే నాథుడు లేడు. సాయంకాలం ఆ రహదారిగుండా నిత్యం చదువుకునే అమ్మాయిలు, పని నుండి ఇంటికి చేరుకునే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలా ఆరు బయట తప్పతాగి ఏ మహిళను గాని అమ్మాయిని గాని ఆ మద్యం మత్తులో ఎవరయినా అఘాయిత్యం చేస్తే ఎవరు బాధ్యత... ? వహిస్తారని ప్రశ్నించారు. అక్కడ మద్యం దుకాణం తీసేయమని లోక్ సత్తా పార్టీ తరపున వామ పక్ష నాయకులు, పాత బొబ్బిలికి చెందిన మింది విజయమోహన్ ఎన్ని సార్లు మొత్తుకున్నా ఫలితం శూన్యం. కనీసం ఇకనైనా పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చట్టాలు సరిగ్గా అమలు చేయకపోవడం కూడా కారణం. ఎందుకంటే గంజాయి, మత్తు పదార్థలతో పట్టుబడిన సెలబ్రిటీలు, డబ్బు, రాజకీయ పలుకుబడి ఉన్న వారు చట్టంలో లొసుగులతో జైలు నుండి బయటకు రావడం. దీనివల్ల సామాన్యులు కూడా వారిలానే మనకు ఏమీ కాదులే అనే దీమా కలుగుతుంది. దీని వలన నిందితులకు చట్టాలు అంటే భయం ఉండట్లేదు అని అన్నారు. కఠిన మద్య నియంత్రణ అమలు చెయ్యాలి..బెల్టు షాపులు సమూలంగా తొలగించాలి. .బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగ కుండా కఠిన చర్యలు చేపట్టాలి.మద్యాన్ని నిర్ణీత సమయాలలో మాత్రమే విక్రయించాలి..మద్యం దుకాణం దగ్గర తాగడానికి అనుమతులు ఇవ్వకూడదు, కేవలం మద్యం కొనుక్కుని తీసుకుని వెళ్లి పోవడమే. .డీ ఎడిక్షన్ సెంటర్ లు విరివిగా ఏర్పాటు చెయ్యాలి.

గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలి

గిరిజన గ్రామాలలో ముమ్మర తనిఖీలు చేపట్టి గంజాయి పంట ఎక్కడ పండిస్తున్నా ద్వంసం చేయాలని .చెక్ పోస్టుల వద్ద పటిష్ట బందోబస్తుతో ముమ్మర తనిఖీలు చేపట్టాలని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని. పిల్లల పేరు మీద వచ్చే కొరియర్ వస్తువులని చూడాలి. తల్లిదండ్రులు తమ మగ పిల్లలకి ఆడ పిల్లలు, మహిళల పట్ల గౌరవ ప్రదంగా వ్యవహరించే నడవడిక అలవాటు చేసుకోవాలని,.కళాశాల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై అక్కడి సిబ్బంది ఎప్పటి కప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలి. .మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే చెడు ఫలితాలపై ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి. .చట్టాలు కఠినంగా అమలు చేసి నిందితులు ఎంతటివారైనా చట్టం దృష్టిలో అందరూ సమానమే అనే భావనను ప్రభుత్వం కల్పించాలి. .ఇలాంటి ఘటనలపై ఆలస్యం చెయ్యకుండా బాధితులకు సత్వర న్యాయం కోసం పాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలని,నిందితులకి బెయిల్ రాకుండా, అలాగే ఏ ఇతర కోర్టులకు వెళ్లకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పునే అమలు చేయాలని .తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా చట్టం దృష్టిలో అందరూ సమానమే అని ప్రభుత్వం భరోసా కల్పించి, కఠిన చట్టాలు అమలు చేసినప్పుడు మాత్రమే సమాజంలో ఆడపిల్లలకు రక్షణ దొరుకుతుందని అన్నారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులకు కావలసిన నిధులు కేటాయించాలి

కన్వీనర్ బి అప్పలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బాబు బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుదర్శన స్రవంతి పనులకు కావలసిన నిధులను కేటాయించాలని బాబు జగ్జీవన్ రావ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కన్వీనర్ బి అప్పలనాయుడు అన్నారు సోమవారం దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర స్రవంతి ప్రాజెక్టు పనులకు కావలసిన నిధులు కేటాయించాలన్నారు. ఉభయ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు కావలసిన నిధులు.మంజూరు చేయాలన్నారు తాటిపూడి రిజర్వాయర్లో పూడికలు, ఇసుక మేట్లను తొలగించుటకు అధ్యయన కమిటీ వేసి వారి సూచన మేరకు చర్యలు చేపట్టాలన్నారుఅంతర్రాష్ట్ర సమస్యగా ఉన్న జంఝావతి ప్రాజెక్టు సమస్యకు. ఒరిస్సా ప్రభుత్వముతో చర్చలుజరిపి సమస్య పరిష్కరించే పనులుప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాటిరాజు రాజా రావు, విజ్జు పురం శ్రీనివాస రావు,, రామ తోట రాజేష్, తుమ్మగంటి రామ్మోహన్, ఆగూరు శ్రీనివాసరావు, ఎం రమేష్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

సచివాలయానికి చంద్రబాబు,పవన్ చిత్రపటాల బహూకరణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి సచివాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలను స్థానిక మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజు, స్థానిక గ్రామ పెద్దలు, జనసైనికుల సమక్షంలో సచివాలయ సిబ్బందికి సోమవారం అందజేసారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాన్ ఆదేశాల మేరకు చిత్రపటాలను సచివాలయానికి అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత నేత దనియాల చరణ్‌తోపాటు స్థానికనేతలు పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి...

ఎమ్మెల్యే కళాకు ఎఫ్‌సిఐ గొడౌం కళాసీల వినతి

విశాలాంధ్ర-చీపురుపల్లి : తమ సమస్యలను పరిష్కరించి తమ జీవితాలను కుటుంబాలను ఆదుకోవాలని చీపురుపల్లి ఎఫ్సిఐ గోడౌన్ నందు పనిచేస్తున్న కళాసిలు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సోమవారం వేడుకున్నారు. చీపురుపల్లి వచ్చిన శాసనసభ్యుడికి కళా వెంకట్రావు ఎఫ్సీఐ గోడౌను కళాసిలు కలసి తన సమస్యలను పరిష్కరించాలంటూ పలు సమస్యలతో కూడిన వినత పత్రాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు. జి.అగ్రహారం మరియు వంగపల్లి పేట గ్రామం ఎఫ్‌సిఐ గోడౌన్ కళాశులు వారి యొక్క దీర్ఘకాలిక సమస్యలను చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకటరావు దృష్టికి తెచ్చారు. చీపురుపల్లి మాటలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామనాయుడు నేతృత్వంలో కళాశీల సమస్యలపై ఎమ్మెల్యే కి వివరిస్తూ తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వారి యొక్క సమస్యను సానుకూలంగా స్పందించి వారి సమస్యకు పరిష్కారం చూపిస్తుమని శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు మాజీ టౌన్ ప్రెసిడెంట్ రౌతు నారాయణరావు వెంపడాపు లక్షుం నాయుడు ఇల్లాపు ఆది బాబు పిన్నింటి దుర్గా, శంకరాపు ఎల్లంనాయుడు,రెల్లి తాతారావు మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గవిడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు గవిడి నాగరాజు జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లి లావేరు రోడ్డులోనందుగల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు దబిడి జన్మదిన వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఇపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు గవిడిని సాలువుతో సత్కరించారు. గవిడి తన అభిమానులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వారి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ నందర్భంగా గవిడి అభిమానులు భార్యతో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

గాయపడ్డ పాదిలాపు సత్యవతి చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం కర్లాం గ్రామ సమీపంలో జూన్ 6వ తేదీ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాదిలాపు సత్యవతి సోమవారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై కె కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. జూన్ 6వ తేదీ ఉదయం మీసాల కామేశ్వరి పాదిలాపు సత్యవతి బాడంగి మండలానికి చెందిన మరో వ్యక్తి కలసి ద్విచక్ర వాహనంపై లావేరు రోడ్డు నుండి శ్రీకాకుళం వెళుతుండగా కర్లాం జంక్షన్ వద్ద ముందున్న బస్సును తప్పించబోయి ఎదురుగా వస్తున్న పాల వ్యానును గమనించకపోవడంతో బైక్ బోల్తా పడి ప్రమాదం సంబంధించిన విషయం పాఠకులకు విధితమే. ఈ ప్రమాదంలో మీసాల కామేశ్వరి కి కాలు విరిగిపోగా చీపురుపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పాదిలాపు సత్యవతికి తల వెనుక భాగంలో తీవ్ర రక్త స్రా వ గాయం అయినది. ఈమెకు చీపురుపల్లి ఆసుపత్రి నందు ప్రథమ చికిత్స జరిపి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. నేటి వరకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం పాదిలాపు సత్యవతి మరణించినట్లు ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరిపి తగు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.